ప్రతి వారికీ మంచిది
లిలీ
బార్లీ బిస్కట్లు
ఎలీ బిస్కట్ కంపెనీ వారు
కాకినాడ కలరు

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 180

అనుభవమున్నవారు ఇనుప పెట్టెలు కాగుబాక్సులు, మరియు తిరిగిరకముల ఆధునికరీతిదు సరసమైన వరలకు సప్లయి చేయగలము.
స్టాండర్డు సేఫ్ కంపెనీ
వర్క్ షాపు + విజయవాడ-1
షోరూము: బస్ స్టాండ్ ఎదుట, విజయవాడ 2

విజయవాడ, శనివారం 2-10-1965 THE ANDHRA PATRIKA MORNING 4 పుటలు : 8 పైసలు

ఇండోనీసియాలో అధికారం సైన్యం వశం: సుకర్నో జాడ తెలియనిది

ఒకటివెంట ఒకటిగా రెండు విప్లవాలు; దేశమంతటా అల్లకల్లోల పరిస్థితి

45 గురితో విప్లవమండలి ఏర్పాటు: సైనిక, రాజకీయ నాయకుల అరెస్టు

సర్వసేనాధికారి జనరల్ అహ్మద్ హత్య

కౌలాలంపూర్, అక్టోబరు 1 :

ఇండోనీసియాలో నేడు ఒక దానికి మరొకటి వ్యతిరేకంగా సంభవించిన సైనిక తిరుగుబాట్ల ఫలితంగా దేశం తీవ్ర సంక్షోభానికి లోనయింది. అధ్యక్షుడు సుకర్నో పరిస్థితి ఏమిటో అంతు పట్టకుండా వుంది.

ఇవాళ జరిగిన ఒక తిరుగుబాటులో ఇండోనీసియా సైన్యం ప్రధానాధికారి జనరల్ అహ్మద్ హతుడైనట్లు సింగపూర్‌లో ప్రసారమైన జకార్తా రేడియో వార్తలవల్ల తెలుస్తున్నది రక్షణమంత్రి జనరల్ అబ్దుల్ హారిస్ నాస్టియన్ గాయపడినట్లు ఆ రేడియో వార్తలవల్ల తెలుస్తున్నది

ప్రభుత్వంపై సైనికాధికారులు పన్నిన ఒక కుట్రను, లధ్యక్షుని అంగరక్షకదళం అధిపతి లెఫ్టినెంట్ కర్నల్ ఉటాంగ్ విఫలం చేసినట్లు కౌలాలంపూర్‌నుంచి ప్రసారం చేయబడిన జకార్తా రేడియో వార్తలు తెలుపుతున్నాయి.

కర్నల్ ఉటాంగ్ జరిపిన తిరుగుబాటును, సుకర్నో మంత్రివర్గంలోని రక్షణమంత్రి జనరల్ నాస్టియన్ నాశనం చేసినట్లు, ఇండోనీసియా రాజధానినుంచి అందాయని మలేసియా రేడియో ప్రసారం చేసిన వార్తల వల్ల తెలుస్తున్నది.

అధ్యక్షుడు సుకర్నో అస్వస్థతతో వుండి వుండాలని, లేదా మరణించి వుండవచ్చని ఆ రేడియో పేర్కొన్నది.

జకార్తా రేడియో మినహా, ఇండోనీసియాతో బయట ప్రపంచ సంబంధాలు నిలిచిపోయాయి.

జకార్తా రేడియో ప్రకటించిన విప్లవ మండలిలో ప్రస్తుత విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియోతోసహా, సుకర్నో సన్నిహితులు కొంతమంది వున్నారు.

అయితే సాయుధ దళాల ప్రధానాధికారి, అక్షణమంత్రి అయిన జనరల్ అబ్దుల్ హారిస్ నాస్టియన్ పేరు విప్లవమండలి జాబితాలో పేర్కొనబడలేదు.

విప్లవ మండలి తిరుగుబాటును, ప్రభుత్వ విభేదులైన సైన్యాలు నాశనంచేసి, నాయకులను అరెస్టుచేసినట్లు, రాజధానిలో ప్రశాంతతను పునరుద్ధరించినట్లు సైన్య ప్రతినిధి బ్రిగేడియర్ సుహార్తో తెల్పారు. తాము అధ్యక్షుడు సుకర్నో అండన వున్నామని బ్రిగేడియర్ సుహార్తో చెప్పారు.

విప్లవ మండలి అరెస్టు చేసిన, రక్షణ మంత్రి జనరల్ నాస్టియన్ సురక్షితంగా వున్నట్లు బ్రిగేడియర్ సుహార్తో వివరించారు. అధ్యక్షుడు సుకర్నో గృహ నిర్బంధంలో వున్నట్లు బ్రిగేడియర్ సుహార్తో తెల్పారు.

సైన్యం చేసిన ప్రకటనలో తాము అధికారాన్ని తిరిగి వశపరచుకున్నట్లు మాత్రమే వుంది. జకార్తాలో పోరాటం గురించి ప్రస్తావించలేదు. విప్లవమండలి నాయకులను అరెస్టు చేసినట్లు, సైన్యంచేసిన ప్రకటన వల్ల ఉటాంగ్, డాక్టర్ సుబాంద్రియోలు విదేయులైన సైనిక నాయకుల చేతిలో పడ్డట్లు కన్పిస్తున్నది.

పిక్షిణ వియత్నాం ప్రధానమంత్రి శ్రీ వై.బి.చవాన్ సెప్టెంబరు 26 వ తేదీన ఇచ్చోగిల్ కాలువ ఒడ్డునవున్న బుర్కీ గ్రామానికి వెళ్ళినప్పుడు, పాకిస్తానీలు వదలిపెట్టి పారిపోయిన పిల్‌బాక్సు. (పురతుపాకులు కనబడకుండా కాల్పులు సాగించడానికి ఏర్పాటు చేసుకున్నటువంటిది)లో దిగి పైకివచ్చారు

పాక్ బెదిరింపులకు మండలి లొంగరాదు

బాగ్లా సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 1 : యుద్ధవిరమణను ఉల్లంఘించి, తన సాయుధ బలాలను, దుండగులను ఉపసంహరించుకోవడానికి వ్యతిరేకించిన పాకిస్తాన్ బెదిరింపుకు, "బ్లాక్ మెయిల్"కు భద్రతామండలి లొంగబోదని తాను ఆశిస్తున్నట్లు విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడిక్కడ చెప్పారు.

[illegible] విదేశాంగమంత్రి భుట్టో [illegible] శ్రీ చాగ్లా వ్యాఖ్యానిస్తూ, [illegible] ఉపసంహరణ సమస్యకు [illegible] ముడిపెట్టడానికి [illegible] భద్రతామండలి తీర్మానానికి [illegible]

[illegible] ఒప్పందం కుదిరేవరకు తమ బలాలను వెనుదహరించమన్న పాకిస్తాన్ వైఖరి మండలి తీర్మానానికి విరుద్ధం. దీని అర్థం మండలి నిర్ణయం కాదన్ని తీర్మానంలో మార్పుకు యత్నించడమే" అన్నారు శ్రీ చాగ్లా.

యుద్ధవిరమణకు ముందే రాజకీయ పరిష్కారానికి యత్నం

కాశ్మీర్ సమస్యపై సభ్య దేశాలతో థాంట్ చర్చలు: భారత్ వ్యతిరేకత

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 1 :

భారత్ పాక్ విభేదాలకు మూలకారణమైన రాజకీయ సమస్యల పరిష్కారాలకై తగు చర్యలను భద్రతా మండలి పరిశీలించేందుకు దోహదం చేసే ప్రాథమిక చర్యలను ఉ థాంట్ ప్రారంభించినట్లు సమితి అధికార ప్రతినిధి వెల్లడించారు

భారత్—పాక్ పోరాటంపై సెప్టెంబర్ 20వ భద్రతా మండలి ఆమోదించిన తీర్మానాన్ని సంపూర్ణంగా అమలు జరుపడానికి తగు చర్యల విషయమై సభ్య దేశాల ప్రతినిధులతో ఉథాంట్ సమాలోచనలు ప్రారంభించినట్లు అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

సెప్టెంబర్ 20వ తేదీ నాటి తీర్మానానికి అనుగుణంగా సేనల ఉపసంహరణ అనేది, రాజకీయ పరిష్కార యత్నాలకు అనుగుణంగా వాటితోపాటే జరగ గలదనీ, తాని విషయమై ఉథాంట్‌తో చర్చించాననీ పాక్ విదేశాంగ మంత్రి భుట్టో నిన్న ఇక్కడ ప్రకటించారు.

"ప్రయోజనకరమైనట్టి అభిప్రాయాలు

(మిగతా 2 వ పేజీలో)

శాస్త్రి 61వ జన్మదినం

న్యూఢిల్లీ, అక్టోబర్ 1 : భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి రేపు తమ 61వ జన్మదినోత్సవం జరుపుకొంటారు.

శ్రీ శాస్త్రి జన్మదినం సందర్భంగా త్రివిధ రక్షణ దళ ప్రధానాధికారులు తమ శుభాకాంక్షలు తెలియజేస్తూ సందేశాలు పంపారు.

"ఈ జన్మ దిన సందర్భంగా సైన్యంలోని అన్ని వర్గాల తరఫున నేను మీకు శుభాకాంక్షలు అందజేస్తున్నాను. ఇటీవలి కాలంలో మీతో అతి సన్నిహితంగా కలిసి పని చేసినందున మన నాయకత్వం మీకు ఎంత ధైర్యాన్ని యిచ్చిందో నాకు స్పష్టంగా తెలిసింది. చిరకాలం మీరు దేశానికి సేవ చేస్తూ ఉండగలరని నేను కాంక్షిస్తున్నాను" అని జనరల్ చౌధురి తమ సందేశంలో అన్నారు. "మీజన్మదిన శుభ సందర్భంలో నౌకా దళంలోని సభ్యులందరూ నాతో బాటుగా మీకు శుభాకాంక్షలు పంపుతున్నారు. చిరకాలం మీరు ఆరోగ్యంతో ఉండి దేశానికి నాయకత్వం వహించ గలరని నేను ఆశిస్తున్నాను" అని రియర్ అడ్మిరల్ సోమన్ తమ సందేశంలో అన్నారు.

"మీ జన్మదిన సందర్భంలో వివిధ దళ సభ్యులందరి తరఫున మీకు నేను శుభ కాంక్షలు అంద జేస్తున్నాను. మీరు చిరకాలం దేశానికి సేవ చేస్తూనే ఉండాలని నా కోరిక" అని ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్ తమ సందేశంలో అన్నారు.

చైనా బెదిరింపులకు లొంగడం కల్ల

భారత సరిహద్దులలో దురాక్రమణ చర్యలకు వెంటనే స్వస్తిచెప్పాలని పెకింగ్‌కు ఢిల్లీ హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 1 : సరిహద్దులోని భారతి భూభాగంలో చైనా దళాలు సాగిస్తున్న దురాక్రమణ చర్యలను వెంటనే నిలిపివేయాలని చైనాకు భారత్ నేడు తెలిపింది.

"వాస్తవానికి న్యాయమూ తాలను ఉల్లంఘిస్తూ దురాక్రమణకు తలపడినది చైనా కాగా, భారత్‌పై అనవసరమైన ఆరోపణలుచేసి, అదిరిలతో లాభం లేదని" ఎర్రకోట సాయంకాలం ఇక్కడ చైనా రాయబార కార్యాలయానికి భారత్ అందజేసిన పత్రంలో తెలిపింది.

సెప్టెంబర్ 24, 26 తేదీలలో చైనా పంపిన పత్రాలకు సమాధానంగా భారత్ పంపిన ఈ సమాధానంలో ఇంకా ఇలా పేర్కొనబడింది :

"ఆక్రమణలూ ఏర్పడుగలవని, మీరు తమిమా తెల్పుకోవాలని చేసిన బెదిరింపుల వల్ల, హెచ్చరికలవల్ల ఎట్టిలాభం లేదు. ఉభయ దేశాల మధ్య సమస్యల పరిష్కారానికి శాంతియుత పరిష్కారంకంటే మార్గం లేదు."

ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితిలో చైనా ప్రభుత్వం తన దురాక్రమణకు సిక్కిం ప్రధాన లక్ష్యంగా [illegible] దేని భారత్ తన పత్రంలో [illegible] భారత్—సిక్కిం సంబంధాలలో [illegible] చేసుకొనవద్దని చైనాకు భారత్ [illegible] వివరించింది.

సిక్కిం రక్షణ [illegible] భారత్‌దేనని [illegible] ప్రత్యేకంగా పేర్కొనబడింది.

ఆసియా—ఆఫ్రికన్ దేశాల మధ్య సంబంధాలు కావాలని ప్రవచిస్తూ, చైనా వానికి ఆఫ్రో ఏషియన్ దేశాల [illegible] తేవడానికి, విభేదాలతో [illegible] చేయగలిగినదంతా [illegible]

(మిగతా 2 [illegible])

విజ్ఞప్తి

3 వ తేదీ ఆదివారం సంచికలో వెలువడవలసిన సారస్వతానుబంధం సోమవారం సంచికలో వెలువడుతుంది. పాఠకులు గమనించ గోరుతున్నాము

— మేనేజర్

దసరాకు 10% ప్రత్యేక తగ్గింపు
"కోప్ ఫాబ్రిక్స్"
చేనేత వస్త్రాలు
ఆంధ్రప్రదేశ్ అంతటాగల విక్రయశాలలలోనూ, అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘాలలోనూ,
రూపాయి 1 కి 10 పైసలు ప్రత్యేక తగ్గింపుతో
ది 28-9-65 నుండి 4-10-65 వరకు విక్రయించబడును
ఈ సదవకాశమును మీరు వినియోగించుకొని మీ వారంలో "కోప్ ఫాబ్రిక్స్" వినియోగించి రూపాయి 1 కి 10 పైసలు ఆదా చేయండి.
ఆంధ్ర చేనేత సహకార సంఘము లి.,
విజయవాడ - 3.
NVKR'S

జారియన్ ప్రాంతంలో పాక్ దాడి విఫలం

ఝూంగర్ రంగంలో 25 మంది దుండగుల వధ: మన సైన్యంచే శత్రువుల ఆయుధాల స్వాధీనం

జమ్మూ, అక్టోబర్ 1 :

జారియన్‌కు ఉత్తరాన కొండలలో గల భారతి సైనిక స్థావరంపై పాకిస్తాన్ సైన్యం నేటి ఉదయం దాడిచేసినట్లు ఇక్కడి అధికారర్తి తెలిసింది.

ఈ దాడిని మన సైన్యం త్రిప్పికొట్టింది. పాక్ సైన్యానికి విశేష నష్టం సంభవించింది.

పాకిస్తాన్ సైన్యాలు నిన్న ప్రాంతాలను జాంగర్‌కు ఉత్తరాన భారత్ భూభాగంలోకి చొచ్చుకొని వచ్చాయి. వారు భారత్ చౌకీలకు సమీపానగల మూడు ప్రదేశాలను ఆక్రమించుకొని, భారత్ స్థావరాలపైనా దాడులు జరిపారు. ఈ మూడు దాడులను మన సైన్యం త్రిప్పికొట్టింది. శత్రువుకు అపారనష్టం సంభవించింది.

జమ్మూ రేడియో ఉత్తరాన నేటి ఉదయం సమీపం మరలుపాకులతో కాల్పులు జరిపిన అనంతరం పాక్ దాడి జరిగింది.

జాంగర్‌కు ఉత్తరాన మన సైన్యం ఎదురు కాల్పులు జరిపి, పదాతిదళం, బ్యాటింగ్ మరలుపాకులు, రెండు లంగరుల సొరంగాలు, చెక్కు ఆయుధాలు, మందుగుండుసామగ్రి నష్టపరుచుకున్నాయి.

పాకిస్తానీలు 25 మృతదేహాలను వదిలి పెట్టి వెళ్లిపోయారు. దుండగులు యుద్ధ విరమణ రేఖవైపు పారిపోయినప్పుడు, గాయపడిన వారిని పాకిస్తానీ సిబ్బందిని తమవెంట తీసుకువెళ్లినట్లు వదిలివేసినట్లు.

ఇక్కడి సరిహద్దులలో గత 24 గంటలలోను భారత్ సైన్యం ఆరుగురు పాకిస్తానీ దుండగులను హతమార్చింది. నలుగురు పదిమందిని గాయపరచింది.

ఎగువ సైన్యం ఈ ప్రాంతంలో 32 రైఫిళ్లు, నాలుగుపడి రవుంగ్లపరకు మందుగుండు, ప్రేలుడు పదార్థాలు, వైద్య సరికరాలు స్వాధీనపరచుకున్నది.

న్యూయార్క్ ప్రతి మార్కెట్

న్యూయార్క్,	అక్టోబర్ 1 :
ప్రారంభం ధర	29.86
నిన్నటి ముగింపు ధర	29.86

కాశ్మీర్ వివాదాన్ని గురించేనే సైనికచర్యల విరమణ: అయూబ్ బెదిరింపు

రావల్పిండి, అక్టోబర్ 1 :

భారత్ - పాకిస్తాన్‌ల మధ్య కాశ్మీర్ వివాదం వున్నట్టు "అన్నివిషయాలు" స్పష్టంగా గుర్తించిన తర్వాతనే రెండు దేశాల మధ్య సైనిక చర్యల విరమణ సాధ్యంకాగలదని అయూబ్‌ఖాన్ నేడు పాకిస్తాన్ ప్రజల నుద్దేశించి చేసిన రేడియో ప్రసంగంలో పేర్కొన్నారు.

కాశ్మీర్ వివాదంపై ఎక్రమమైన, సమస్యలు మైన పరిష్కారం సాధించడానికి చర్యలు తీసుకొనవలసి వున్నదని అయన అన్నారు.

"సక్రమమైన [illegible] మైన కార్యక్రమం ప్రారంభానికై మేల ఉపసంహరణ జరగాలి. దీనివలనంతం ప్రస్తుత సంఘర్షణకు కారణమైన కాశ్మీర్ సమస్యకు రాజకీయ పరిష్కారం సాధించే విధానం రూపొందించవలసి వున్నది" అన్నారు అయూబ్ ఖాన్.

"ఈ విషయంపై న్యాయాన్యాయాలపరంగా సంప్రదింపులు కొనసాగుతున్నవి. ఈ ప్రశ్న నిదానమైన అనాయాస సాధించడానికి తమ సలుకూలుచే ఉపయోగించవలసిందిగా భద్రతా మండలిలోని అగ్రరాజ్యాలను కోరడం జరిగింది" అన్నారు అయూబ్‌ఖాన్.

[illegible] జరిగినప్పటినుంచి మూడు భారతీయులు సమస్యలు సాగిస్తూ, దుర్మార్గపు చర్యలు [illegible] నన్నారని, వారు [illegible] సంతోషంతో కొనసాగించలేదు. [illegible] కారణం. అయూబ్ అన్నారు.

"వాస్తవాలు పరిశీలిస్తే, కాశ్మీర్ సమస్యపై [illegible] పరిష్కారం [illegible] పరిష్కారం [illegible] శాంతి సాధ్యంకాదు.

కాల్గేట్ పర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్ తో మీ శిరోజముల నిజసౌందర్యమును చూపించండి

లక్షలాది కుటుంబములలోని సత్యులు స్నానము చేసే ముందు కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ మాడుకు మరియు శిరోజములకు సక్రమంగా మర్దన చేయుచున్నారు. తమ శిరోజాలు ఒత్తుగా, పొడుగుగా, నిగనిగలాడుతూ ఎందుటలో రహస్యం ఈ మర్దనేనని వారు కనుగొన్నారు. దీని ప్రత్యేకమైన పరిమళము మీకు మనోరంజకముగా వుంటుంది...కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్ శిరోజాలను పెంపొందించే విధము ఆహ్లాదకరంగా వుంటుంది!

దీని ఆహ్లాదకరమైన పరిమళము మీ కుటుంబములో అందరికి చక్కగా నచ్చుతుంది.

ఎకానమీ సైజును కొని డబ్బు ఆదా చేసుకొనండి



కాల్గేట్
పర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్

ఇప్పుడు
కాల్గేట్ పర్‌ఫ్యూమ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్
మీకు మనోరంజకమైన పరిమళములలో—రోజ్, లావెండర్, జాస్మిన్-లభిస్తోంది.
మీ శిరోజాలను పొగమునాను పరిమళమునకు ఉంచుము.



CCHO-G-6-TEL

తల్లిని మించిన దైవం లేదని నిరూపించిన
ఆదర్శస్త్రీ అమరగాథ...



విజయా వారి
సి.ఐ.డి
డైరెక్షన్: చాణక్య
నిర్మాతలు: నాగిరెడ్డి చక్రపాణి

నే[illegible]

అక్టోబరు 2 [illegible] జయంతి సందర్భంగా మా కార్యాలయానికి సెలవు కనుక [illegible] తేదీగల దిన పత్రిక వెలువడదు

— మేనేజర్

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. ఆశ్వయుజ శు॥ సప్తమి 1965 సం. అక్టోబరు 2 శనివారం శు॥ సప్తమి: ఉ. 6—20; నూలా ప. 3—11; వర్జ్యం: ప. 1—28 మొదలు 3—11 వరకు. రా. 1—36 మొదలు 3—20 వరకు.

అక్టోబరు 3 ఆదివారం సంగీతరా[illegible]—45; పూ. షా: అర్జున్ రా. 2—3 మొదలు

భీమవరం—[illegible]

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముంకెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. ఆశ్వయుజ శు॥ సప్తమి శనివారం

వీర సంస్మరణం

—:o:—

అక్టోబరు 2 మహాత్మా గాంధి [illegible] ఈ పర్వదినాన్ని [illegible] దినోత్సవంగా, [illegible] జరుపుకుంటున్నది. అట్లా [illegible]డంలో ఆవిడకు పెద్ద [illegible] ఉన్నది.

వీరుల సంస్మరణం ఎందుచేత అంటే దేశ స్వాతంత్ర్యం కోసమే కాక, ఆ స్వాతంత్ర్యం [illegible] చాలా మంది వీరస్వర్గం [illegible]రు. అట్టి వీరులను [illegible]డంలో భారతి జా[illegible]ను జాగ్రతిం చేసు[illegible]మే కాక, తన కోసం [illegible]ణాలు ధారపోసిన వీరులకు జోహార్లు కూడా అర్పించినట్లవుతుంది.

ఇప్పుడు ఈ సంస్మరణం అధిక అర్థవంతమైంది. పాకిస్తాన్ మన దేశం సరిహద్దులను అతిక్రమించి దురాక్రమణ యుద్ధానికి తలపడినప్పుడు భారతి సైన్యం ఆ దురుద్యోగాన్ని దృఢచిత్తంతో ప్రతిఘటించింది. శత్రువుకు అపార నష్టాన్ని వాటిల్లచేసింది. ఈ పోరాటంలో మన వీరులు కొందరు ప్రాణాలు బాశారు. వారి స్థైర్యత్యాగాల వలన భారతి సైన్యం దృఢదీక్ష వలన పాకిస్తాన్ ఓడించబడింది. పాకిస్తాన్ ఎత్తులు సాగిరాకపోయినాయి. అంతేకాక ఈ స్థైర్య సాహస ప్రదర్శనం వలన ఖండి ఖండాంతరాలలో భారత దేశం ప్రశస్తి ఇనుమడించింది. శత్రువులకు భారత దేశం అంటే భయమైనది. దేశాన్ని ఎరిస్థితి ఎర్పడింది. దేశానికి ఇట్టి పరిస్థితిని సాధించిన వీరులను సంస్మరించడం మన ధర్మం; బాధ్యత. వారికి జోహార్లు అర్పించడం; శ్రద్ధాంజలి ఘటించడం మన విధి. ఈ అక్టోబరు 2న ఆ శ్రద్ధాంజలిని భారతి జాతి విస్రమ శిరస్కమై శ్రద్ధతో ఘటిస్తున్నది.

ఇది ప్రార్థనా దినం ఎందుచేతనంటే దేశం పెద్ద ఆపదను ఎదుర్కొన్నది. దానిని గడిచి బయటపడింది. ఈ ఆపద పూర్తిగా తీరిందని అనలేము. పాకిస్తాన్ సమీపనే ధిక్కరిస్తు[illegible]

[illegible] సరిహద్దులలో [illegible] ఉన్నవి. అన్నీ [illegible] సరిహద్దులలో [illegible] ఎనులు కారచ్చును. అయినా మనం ఎనురి ఉండేందుకు వీలులేదు. ప్రధాని మంత్రి కూడా దేశం అప్రమత్తంగా ఉండాలని ఉద్ఘోషించారు. మనుష్యుడు ఒక్క పురుషకారం మాత్రం చేత కొంత వరకే తాను తలపెట్టిన కార్యాన్ని సాధించగలుగుతాడు. తక్కిన పనిని తీర్చేది దైవం. పురుషకారంతో పాటు దైవం కూడా అనుకూలించినప్పుడే తలపెట్టిన కార్యం జయప్రదం అవుతుంది. అహంకారం వలన కాదు. చైనా పాకిస్తాన్‌ల ఒక్క పురుషకారాన్నే నమ్ముకొని అహంకారాలు పోతున్నాయి. అహంకారం లేనిదే దైవంగుర్తు ప్రార్థనలు అవిశ్వాసాన్ని తెలుపుతాయి. అందుకే ఈ రోజు ప్రార్థన దినంగా కూడా పాటింపబడుతున్నది. వీరుల ఆత్మకు శాంతిని, వీరులబంధువులకు సానుభూతిని కాంక్షిస్తూ మనం ఈ ప్రార్థనలు జరుపుతున్నాము. దైవం మనయందు ఉండి సర్వ విపత్తుల నుండి మనల్ని రక్షిస్తూ ఉండాలని కూడా ప్రార్థనలు జరుపుతున్నాము.

మహాత్మా గాంధి ఈ ప్రార్థనల యందు విశ్వాసంగలవారు. ఆయనకు అతి స్థైర్యం; కివదం మహాత్మా గాంధి శాంతి వీరుడు. అందరూ శాంతివీరులు కాలేరు. అందువలననే శాంతి వీరులు వీరులల్లో ధీరులుగా పరిగణింపబడినారు. ఈ రోజున మనం మహాత్ముని సంస్మరించుట అట్టి శాంతి వీరులలో అధికుని గూర్చి సంస్మరించడమే అవుతుంది. ఆ సంస్మరణము ఫలవంతమైనకు బలము, ఆత్మవిశ్వాసం దృఢమై, ధర్మనిర్వహణలో మనయందు ఇతోధికమైన అనురక్తి పెంపొందుటకు కారణం కాగలదు.

మహాత్ముని ప్రబోధాలు స్మరించి కర్తవ్య నిర్వహణకు సిద్ధపడాలి

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టోబరు 1: "గాంధి మహాత్ముని కృషివల్ల మనకు స్వరాజ్యం వచ్చిందని అందరికీ తెలిసిందే. మనం కష్టపడి సంపాదించుకున్న స్వరాజ్యాన్ని పరిరక్షించుకోవడం కోసం మన సైనికులు అపారమైన శౌర్య ధైర్యాలు చూపి, ప్రాణాలు సమర్పించారు. వారికి మనం జోహార్లు అర్పిద్దాం. మనకు ఇబ్బందులు కలిగినప్పుడల్లా ధీరత్వాన్ని పెంపొందించుకోవాలన్న మహాత్ముని బోధనను స్మరించుకొని, మన కర్తవ్య నిర్వహణకు సంసిద్ధంకావాలి." అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి మధ్యాహ్నం రామచంద్రపురం భారీ విద్యుత్ పరికరాల కర్మాగార ప్రాంతంలో గాంధి మహాత్ముని-శిలా విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ ఉద్బోధించారు.

ఈ సమావేశానికి పంచాయతీ రాజ్య మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు తమ ప్రసంగంలో పారిశ్రామికంగా మనం అభివృద్ధి చెందాలనీ, యుద్ధ రంగంలోనే కాక, వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో కూడా విజయాన్ని సాధించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రాజెక్టు నిర్వాహకుడు శ్రీ ఎస్. డి. ఎం. అప్పా స్వాగతమిస్తూ, 27 కోట్ల 46 లక్షల రూపాయల పెట్టుబడితో 25,55 మెగావాట్ల టర్‌బైన్‌లను ఉత్పత్తి చేయదలిచామని, పని ఆలస్యంగా ప్రారంభమైనా అనుకున్న ప్రకారం త్వరలోనే కర్మాగారం ప్రారంభోత్సవం జరుగుతోందని చెప్పారు. 1966 డిసెంబరు చివరికి స్వీడెన్ సహాయంతో 2 కోట్ల 80 లక్షల రూపాయల పెట్టుబడితో స్విచ్‌గేర్ ఫ్యాక్టరీ కూడా పని చెయ్యడం ప్రారంభిస్తుం దన్నారు. ప్రాజెక్టులోని సిబ్బంది అంతా కూడా ఒకరోజు వేతనాన్ని దేశరక్షణ నిధికి విరాళంగా ఇచ్చారని, దేశానవసాన్ని బట్టి ఏవిధంగానైనా సరే సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వానికి తెలియజేశారనిచెప్పారు. రు. 10035—60 దేశరక్షణ నిధికి సిబ్బందివద్దన సమర్పించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో అన్యాయాలను ఎదుర్కోడానికి ప్రపంచంలో ఎక్కడైనా సరే వెనుదీయరాదని గాంధిమహాత్ముడు బోధించారనీ, గాంధి బోధనాసారం నెహ్రూ, లాల్ బహదూర్‌శాస్త్రి గారలు అవలంబించిన మార్గంలో భారతదేశం ముందుకు పోవడం సంతోషకరమనీ అన్నారు. "ఎక్కడ అణగద్రొక్కబడినజాతివున్నా మన సానుభూతి వుంటుంది. ఈ కర్మాగారం ఎట్టకేలకు వచ్చింది. కొంతభాగం అనుకున్నది పోయింది. ఫరవాలేదు. కష్టపడంటే పడితాడు. అనుకున్న ప్రకారం ఇది ఏర్పడేస్తుందని నిర్వాహకులు చెప్పడం సంతోషం. ఈ సిబ్బంది దేశరక్షణనిధికి ఇచ్చిన విరాళానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి ఇంకా ఇలా అన్నారు: "ఒకవంక పాకిస్తాన్, మరొకవంక చైనా మనపైకి రుండెత్తడానికి కూర్చున్నాయి. ఏదిఏమైనా మనం నీతినియమాలు వదులుకోడానికి సిద్ధంగా లేం. ఈవేళ ఈ విరాళం ఇచ్చినవారి హృదయం, వారిదీక్ష ప్రశంసనీయం. విదేశాల నుంచి మనకువచ్చే సహాయాన్ని తగ్గించుకుని, మన కాళ్లమీద మనం నిలవడానికి కృషిచెయ్యాలి. ప్రపంచంలో ఇప్పుడు పైఖరి ఎలా వున్నదంటే, ఏది ఎవరికి, ఎప్పుడు ఎల్లా అనుకూలమైతే అలా మార్చుకుంటున్నారు. నీతినియమాలకు కట్టుబడే మనలాంటివారికి కొన్ని కష్టాలు రాకతప్పవు. శత్రువు దండయాత్ర నెదుర్కోడానికి ఎంత త్యాగం చెయ్యడానికి అయినా మనం సిద్ధంగా వుండాలి. కష్టాలను సహించడం, ప్రజలుచూపే పోషిక, దీక్ష, సహనంపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ఈ కర్మాగారానికి ఈనెలలోనే ప్రధానమంత్రి చేత ప్రారంభోత్సవం జరుగవలసి ఉన్నది. రెండుమాసాలలోనైనా అది సాధ్యపడుతుందని అనుకుంటున్నాం."

చీఫ్ ఇంజనీర్ శ్రీ రంగస్వామి అభినందనలు తెల్పారు.

—:o:—

రాజౌరీ రంగంలో పాక్ దురాగతాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: జమ్మూ కాశ్మీర్‌లోని రాజౌరీ రంగంనుంచి అందిన వార్తలనుబట్టి పాకిస్తానీ దుండగులు పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతాలకు పారిపోయే ముందు ఇళ్లు తగులబెట్టి, పౌరులను చంపుతున్నారని తెలుస్తోంది.

ఈ ప్రాంతంలో మన భద్రతాదళాలు జరిపిన గాలింపు ఫలితంగా సెప్టెంబరు 27వ తేదీన 14 మంది పాక్ దుండగులను వధించటం జరిగింది. ఏడు స్టెన్ గన్‌లుఏడుపాయింట్303 రైఫిళ్లుభారీఎత్తున ఆయుధాలు, ప్రేలుడు పదార్థాలు మన దళాలకు పట్టుబడ్డాయి.

ఆఖ్‌నూర్ రంగంలో కలిదార్‌కు ఈశాన్యంగా గల భారతీయ స్థావరాలపై సెప్టెంబరు 28వ తేదీన పాకిస్తానీ సైనిక దళాలు గుళ్ల వర్షం కురిపించాయి. ఈ ప్రాంతంలోని ఒక స్థావరం మీద, ఆఖ్‌నూర్‌కు ఏడు మైళ్లు ఆగ్నేయంగా గఖరాల్ సమీపాన గల మరొక స్థావరం మీద పాక్ దళాలు మధ్య రకం మరి తుపాకులతో కూడాకాల్పులు జరిపాయి. ఈ అతిక్రమణలను గూర్చి సమితి పరిశీలకులకు ఫిర్యాదు చేయటం జరిగింది.

తిత్వాల్ రంగంలో, సెప్టెంబరు 27వ తేదీన పాకిస్తానీ దళాలు తిత్వాల్‌కు మూడు మైళ్లు నైఋతి దిక్కున కందకాలు త్రవ్వుకొనటం కనిపించింది. ఈసంగతి సమితి పరిశీలకులకు తెలియజేయడమైనది.

పాకిస్తానీ సైనిక దళాలు సెప్టెంబరు 27వ తేదీన [illegible] రంగంలోని భారత సైనికుల [illegible] మధ్యరకం మరి తుపాకులతో [illegible]



పూజ్య బాపూజీ 97 వ జయంతి నేడే

జీవన ప్రమాణం పెంచుటకే సమాజాభివృద్ధి కార్యక్రమాలు

—ప్రధాని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ అక్టోబర్ 1

భారత దేశంలోని కోట్లాది ప్రజల జీవన ప్రమాణాలు వృద్ధి చేసేందుకే సమాజాభివృద్ధి ఏర్పాటులు అమలు జరుగుతున్నాయని ప్రధాని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

సమాజాభివృద్ధి వార్షికోత్సవాలకు ప్రధాని శ్రీ శాస్త్రి ఒక సందేశం పంపుతూ స్వాతంత్ర్యోదయ సమయంలో మనం చేసిన ప్రమాణాలు పునశ్చరణ చేసుకుని సమాజాభివృద్ధికే జీవితాలను అంకితం చేయటానికి ఇదొక అవకాశమని అన్నారు.

13 సంవత్సరాల క్రితం గాంధిజీ జన్మదినోత్సవంనాడు ఈ పథకాలకు ప్రారంభోత్సవం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో ఎనిమిదో కోట్లాది ప్రజల జీవన ప్రమాణం మెరుగుపరచి వారికి ఉత్తమ జీవితం ప్రసాదించటానికి ప్రభుత్వపు కృతనిశ్చయం ఈ పథకాలవలన స్పష్టపడ అవుతున్నది. గాంధిజీ తమ జీవితాన్ని ఈ లక్ష్యానికే అంకితం చేశారు.

అనుక్షణం పెరుగుతున్న జనాభాకు అవసరమైన ఆహారాన్ని ఉత్పత్తిచేయటమే ఈనాడు దేశం ఎదుర్కొంటున్న అతి ప్రధానమైన సమస్య. స్వాతంత్ర్య సమరంలో ప్రముఖపాత్ర వహించి, దేశానికి విజయాన్ని సంపాదించిన వేలాదిగా పేర్కొనదగిన మన వ్యవసాయదారులు, ఆర్థిక స్వాతంత్ర్య సమరంలో వెనుకంజవేయరనీ, ఇతోధికంగా కృషిచేయగలరనే నమ్మకం తనకు గలదనీ, శ్రీ శాస్త్రి కురుక్షేత్రపత్రిక వార్షికసంచికలో పంపిన సందేశంలో అన్నారు.

—:o:—

టాంజానియా అధ్యక్షుడుగా జూలియస్ నైరెరే తిరిగి ఎన్నిక

దార్‌ఎస్సలాం, అక్టోబర్ 1: నేడిక్కడ సేషనల్ స్టేడియంలో జరిగిన ఉత్సవంలో డాక్టర్ జూలియస్ నైరెరే రానున్న అయిదు సంవత్సరాలకానికి టాంజానియా అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేశారు.

డాక్టర్ నైరెరేకు అధ్యక్షుని ఎన్నికకు 96 శాతం వోట్లు వచ్చినవి.

చైనాకు ఢిల్లీ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

ప్రత్రంలో పేర్కొనబడింది.

"ఏబజించి పాలించడమనే తన విధానానికి అనుగుణంగానే చైనా ప్రభుత్వం ప్రస్తుత భారత్—పాక్ సంఘర్షణలో బాహాటంగా పాకిస్తాన్‌పక్కచేరి, యుద్ధజ్వాలలను ప్రజ్వలింపచేయాలని యత్నించింది. యుద్ధ విరమణకు ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలు యత్నిస్తుండగా చైనా భారత్‌పై దాడికి రెండవరంగం తెరవగలదని బెదిరించింది" అని భారతపత్రం వివరించింది.

భారత సైనిక దళాలు చైనా భూభాగంలో సైనిక కట్టడాలు నిర్మించినట్లు, తర్వాత వాటిని తొలగించివేసినట్లు చైనా పేర్కొన్న విషయం కట్టుకథ అని ఇప్పుడు వారివల్లనే విశదమైనదనిభారత్ పేర్కొన్నది.

ఈ సైనిక నిర్మాణాల విషయమై చైనా ప్రభుత్వం చేసిన ప్రకటన భారతప్రభుత్వానికీ, మొత్తం ప్రపంచానికీ ఆశ్చర్యం కలిగించినదని వివరించింది.

భారత్‌లోని వేలాది టిబెటన్ శరణార్థులు చైనాకు "భారత్ అందజేయవలసిన ఋణంగా" చైనా చేసిన ప్రకటనను గురించి భారతపత్రం ప్రస్తావిస్తూ, వాస్తవానికి టిబెట్ ప్రజలు తమ స్వదేశంలో స్వేచ్ఛగా జీవించడం అసాధ్యమయేటట్టు చేసినందుకు వారికే చైనా ఋణపడి వున్నదని తెలిపింది.

జోధ్‌పూర్‌లో విమానదాడి హెచ్చరిక

జోధ్‌పూర్, అక్టోబర్ 1: జోధ్‌పూర్ ప్రాంతంలో కొన్ని శత్రువిమానాలు కనపడగానే నేటి ఉదయం 8—15 గంటలకు విమానదాడి హెచ్చరిక చేయబడింది. 8—30 గంటలకు [illegible] సవ్యంగా వున్నట్టు "సిగ్నల్" [illegible]బడింది.

భారత్‌కు ముప్పుతుగా తెరవెనుక రష్యా కృషి

ఢిల్లీ ప్రభుత్వాన్ని అపకీర్తిపాలుచేసే ప్రయత్నాలు తీవ్రంగా నిరోధం

మాస్కో, అక్టోబరు 1:

ఇటీవలి భారత-పాకిస్తాన్ పోరాటంలో, తెరవెనుక దౌత్య సంబంధమైన కృషిని మునుపెరుగా జరిపి, భారతి దేశానికి సోవియెట్ యూనియన్ తోడ్పడిందని పి. టి. ఐ విలేఖరి వ్రాస్తున్నాడు

దౌత్యరీత్యా సోవియెట్ యూనియన్ ఎప్పటికప్పుడు కృషి సమగ్ర స్వరూపం మరికొంతకాలం వరకు తేటతెల్లం కాకపోయినప్పటికీ, భారత ఉపఖండంలో శత్రు చర్యలను విరమింపజేయడానికి రష్యన్ దౌత్యవర్గాలు చైనా నుంచి పెరూవరకు మరుకుగా కృషి చేస్తున్నాయని ఆ విలేఖరి పేర్కొన్నాడు. శత్రు చర్యల విరమణను సాధించడంలో ప్రధాని శ్రీ కోసిగిన్ చేసిన కృషి అత్యంత ముఖ్యమైనదని సోవియెట్‌వర్గాలవారు గర్వంగా చెప్పుకుంటున్నారు.

భారతదేశాన్ని అప్రదిష్టపాలు చేయడానికి కొన్ని దేశాలు చేసిన ప్రయత్నాలను సోవియెట్ యూనియన్ నమ్ము చేసింది. ఇందుకు అది స్నేహపూర్వకమైన సలహాలను ఇచ్చింది. గట్టి వత్తిడి తెచ్చింది.

అంతేగాక తమ స్వప్రయోజనాలకోసం భారత పాక్ పోరాటాన్ని వినియోగించుకోవడానికి కొన్ని రాజ్యాలు చేసిన యత్నాలను అది అడ్డగించింది కూడా. భారత దేశానికి లభిస్తున్న సోవియెట్ మద్దతు కొరగానుండాలని చేయడం జరిగిందని పాకిస్తానీ నాయకులు ముఖ్యంగా విదేశాంగమంత్రి శ్రీ భుట్టో చేస్తున్న సూచనలను రష్యా ప్రోత్సహించలేదు.

అయితే ఇదంతా తెరవెనుకనే జరిగింది. సోవియెట్ పత్రికలు, రేడియో, టెలివిజన్ సంస్థలు దాదాపు తాటస్థ్యాన్ని వహించాయి. కొన్ని సందర్భాలలో అది భారత్ పాకిస్తాన్ దేశాలను ఒకే గాటన కట్టడానికి కూడా ప్రయత్నించాయి. దీనివల్ల శాంతి సాధనకు సోవియెట్ యూనియన్ నిర్వహిస్తున్న పాత్ర బాగా బలపడి ఉండవచ్చు.

భారత—పాకిస్తాన్‌ల పోరాటం చెదురుగా జరిగే సంఘటన కాదని, మొత్తం ఆసియాపై దాని ప్రభావం ఉండగలదని సోవియెట్ నాయకులు అభిప్రాయ పడుతున్నారు.

సమితి కృషిపై భారత్ వైఖరి

గ్రోమికోకు స్వరణ్ సింగ్ వివరణ

న్యూయార్క్‌సమితి, సెప్టెంబరు 30: భారత విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ సింగ్, సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రి గ్రోమికోతో ఈ ఉదయం 90 నిమిషాలపాటు సమావేశమైనట్లు జరిపారు.

భారత—పాకిస్తాన్ దేశాల పోరాటానికి సంబంధించి సమితి జరుపుతున్న కృషినట్లు, సోవియెట్ ప్రధాని శ్రీ కోసిగిన్ తమ పలుకుబడిని వినియోగించడానికి వెల్లడించిన సంసిద్ధతనట్లు భారత్‌వైఖరిని గూర్చి శ్రీ సింగ్ శ్రీ గ్రోమికోతో చర్చించారు. ఈ సందర్భంలో అయూబ్—శాస్త్రి సమావేశం ఏర్పాటు కావాలని కూడా ఆయన సూచించారు.

శ్రీ గ్రోమికోతో తాము జరిపిన మంతనాలు సంతృప్తికరంగాను, ప్రయోజనకరంగాను ఉన్నట్లు శ్రీ స్వరణసింగ్ స్వయంగా తెల్పారు.

సమితి జరుపుతున్న కృషినట్లు భారత్ వైఖరినిగూర్చి, వివిధ దేశాలకు భారత ప్రతినిధివర్గం, శ్రీ స్వరణ్ సింగ్ ఇలా వివరించారు: యుద్ధవిరమణ అమలుకు సమితితోపూర్తిగా సహకరించడానికి భారత్ సుముఖంగా వుంది. అయితే యుద్ధవిరమణకు భేషరతుగా అంగీకరించినప్పటికీ, అది ఏకపక్షంగా జరిగేటిలుకాదు. పాకిస్తాన్ సహకరిస్తేతప్ప, యుద్ధవిరమణ అనేటట్లుగానే ఉంటుంది. తమపై కాల్పులు జరిగితే ఆత్మరక్షణకోసం, స్థానరాల రక్షణ కోసం తగుచర్యలు తీసుకోవలసిందిగా భారతీయ సైనికదళాలను ఆదేశించడం జరిగింది.

ఇక రెండవ విషయం సైన్యాల ఉపసంహరణకు సంబంధించింది. పాకిస్తాన్ నిజాయితీతో వ్యవహరించేస్తాన సైన్యాల ఉపసంహరణ విషయంలో సమితితో భారత్ సహకరిస్తుంది. అక్రమ ప్రవేశముల సమస్యను ఆలు సమితి, ఇటు పాకిస్తాన్ కూడా గుర్తించాలి. ఉపసంహరణ పథకాలను అక్రమ ప్రవేశకులకు కూడా వర్తింపజేయడమేకాక, వల్లే అక్రమప్రవేశాలు జరుగకుండాచూడాలి.

—:o:—

కాశ్మీర్‌పై చౌఎన్‌లై వ్యాఖ్యపట్ల నిరసన

పెకింగ్ విందునుంచి మన ప్రతినిధి నిష్క్రమణ

పెకింగ్, సెప్టెంబర్ 30: కాశ్మీరును గూర్చి చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై చేసిన ఒక వ్యాఖ్య పట్ల నిరసనగా పెకింగ్‌లోని మన దౌత్య ప్రతినిధి శ్రీ జె. ఎన్. మెహతా ఆయన భార్య, చైనా వార్షికోత్సవసందర్భంగా నేటి రాత్రి "గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్" లో ఏర్పాటు అయిన ఒక విందు నుంచి నిష్క్రమించారు.

ఉత్సవ ప్రారంభంలో ఏర్పాటైన ఈ విందుకు 5 వేల మందికి పైగా అతిథులు హాజరయ్యారు. "తమ జాతీయ స్వయం నిర్ణయక హక్కుకోసం కాశ్మీర్ ప్రజలు కొనసాగిస్తున్న పోరాటాన్ని చైనీయులు గట్టిగా బలపరుస్తున్నారు. దురాక్రమణకు వ్యతిరేకంగా పాకిస్తాన్ ప్రజలు జరుపుతున్న పోరాటాన్ని కూడా వారు గట్టిగా సమర్థిస్తున్నారు." అని శ్రీ చౌఎన్‌లై ఈ విందులో ప్రసంగిస్తూ అన్నారు.

—:o:—

ఒంబు ప్రేలి 8 మంది మృతి

కలకత్తా, సెప్టెంబర్ 30: బంకురా జిల్లా రాణిబంధ్ పోలీస్‌స్టేషన్ అదీనంలోని సులిపారి గ్రామంలో నిన్న ప్రేలుడు సంభవించి ముగ్గురు పిల్లలతో సహా ఎనిమిది మంది మరణించారు.

ఒక బాంబు వల్ల కలిగిన ఈ ప్రేలుడు మైలు దూరం వరకు వినిపించింది.

బాంబు ప్రేలుడువల్ల ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. ఒక వ్యక్తి నేడు ఆసుపత్రిలో మృతి చెందాడు. ఒక అవు కూడా చనిపోయింది.

ఉథాంట్ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

కొన్ని" ఉథాంట్‌కు ఉన్నాయని కూడా భుట్టో పేర్కొన్నారు.

భుట్టో ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ సమితి అధికార ప్రతినిధి పై విధంగా అన్నారు.

భద్రతామండలి తీర్మానంలో అంశం దృష్ట్యా భారత్—పాక్ వివాదాల మూల కారణమైన రాజకీయ సమస్యల పరిష్కారానికై తగు చర్యలను మండలి పరిశీలించవలసి ఉన్నదనీ, ఉథాంట్ ఈ సమాలోచనలు జరుపుతున్నారా అని ప్రశ్నించగా ఆయన ప్రాథమిక యత్నాలు ప్రారంభించినట్టు అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

తీర్మానంలో ప్రథమ అంశమైన యుద్ధ విరమణ, ఆ పిమ్మట, అన్ని రకాల సాయుధ బలాల ఉపసంహరణ తమకు సంతృప్తికరంగా అనులు జరగనంత వరకు, ఆ తదుపరి చర్యల విషయం పరిశీలించడానికి సైతం తాము సంసిద్ధంగాలేమని భారత్ స్పష్టీకరించింది.

యుద్ధ విరమణ, సేనల ఉపసంహరణకు సంబంధించింది. పాకిస్తాన్ నిజాయితీతో వ్యవహరించేస్తాన సైన్యాల ఉపసంహరణ విషయంలో సమితితో భారత్ సహకరిస్తుంది. అక్రమ ప్రవేశముల సమస్యను ఆటు సమితి, ఇటు పాకిస్తాన్ కూడా గుర్తించాలి. ఉపసంహరణ పథకాలను అక్రమ ప్రవేశకులకు కూడా వర్తింపజేయడమేకాక, వల్లే అక్రమప్రవేశాలు జరుగకుండాచూడాలి.

—:o:—

ఫిరోజ్‌పూర్ సరిహద్దులో పాకిస్తానీ దాడులు

చండీఘర్, అక్టోబర్ 1: ఫిరోజ్‌పూర్ సరిహద్దులోని రావోకి, ఇల్లోకి స్థావరాలతో సహా కొన్ని భారత్ స్థావరాలపై నిన్నరాత్రి పాకిస్తాన్ దాడులు జరపగా, మన భద్రతా దళాలు వాటిని త్రిప్పికొట్టినట్లు ఒక అధికార ప్రతినిధి నేడిక్కడ చెప్పారు.

పాక్ దళాలు ఈ దాడిలో మూడు అంగుళాల మోర్టార్‌లను ఉపయోగించాయి.

భారత్‌వైపున ఎవరూ మరణించడం గాని, గాయపడడంగాని జరగలేదు. పాకిస్తాన్ దళాలలో కొంతమంది మరణించడం లేదా గాయపడడం జరిగినట్లు విశ్వసించబడుతున్నది.

** దినఫలం **

2-10-1965 శనివారం [జ॥ సం॥ 1837 ఆశ్వయుజ మాసం 10]

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సులువుగానే నెరవేరతాయి గాని ఫలితం మాత్రం అంత సంతృప్తికరంగా ఉండకపోవచ్చును. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహిత్య కళా రంగాల్లో కృషిచేసేవారికి మంచి సమయం. లక్ష్మి నక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం అంతా బాగా ఉండదు.

వృషభం

ఈ దినంకూడా అనుకూలంగా ఉంటుందని ఆశించడానికి అవకాశంలేదు. సాహసముతోకూడిన వ్యవహారాల్లో నష్టాలనస్తుంది. ఉద్యోగంలో ఇతరులు చేసిన పొరబాట్లకు కూడా మీరే బాధ్యత వహించవలసివస్తుంది. రోహిణి నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

మీరు స్వతంత్రంగాచేసే వ్యాపారాలకంటే భాగస్వాములతోకలసిచేసే వ్యాపారాలు ప్రోత్సాకరంగా ఉంటాయి. వృత్తిలో మీ ఎదుటపోగడుతూ, చాటున దూషించే వ్యక్తులతో వ్యవహరించవలసి వస్తుంది. విలువైనవస్తువులు కొంటారు. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే ఉదయం బాగా ఉంటుంది.

కర్కాటకం

మీరు ఎంత జాగ్రత్తగా ఉన్నా, కొన్ని వ్యవహారాలు అదుపుతప్పి పూహించని పరిణామాలకు గురికాగల సూచనలు ఉన్నాయి. సాంఘిక కార్యక్రమాల్లో ఎవరితోను వాద ప్రతివాదాలకు దిగడం మంచిదికాదు. పుణ్యకార్యాలు చేస్తారు. ఆశ్లేషా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే ఉదయం బాగా ఉంటుంది.

సింహం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. అర్థికంగా మీ స్వతం వ్యవహారాలు బాగానే ఉన్నా, ఇతరుల నిమిత్తం శ్రమపొందవలసి వస్తుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. మఘా నక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం అంత అనుకూలంగా ఉండదు..

కన్య

వృత్తి వ్యాపారాల్లో ఆదాయంకంటే అడావుడి అధికంగా ఉంటుంది. భారీఎత్తున చేసే వ్యాపారాల్లో కొంచెం శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. అర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. విదేశ వ్యాపారములకు యోగవంతమైన సమయం. హస్త నక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల

మీకు అంతగా ఇష్టంలేకపోయినా కూడా కొంతమంది మిత్రుల వ్యవహారాల్లో జోక్యం చేసుకొనవలసివస్తుంది. వృత్తిలో నూతనావకాశాలకోసం చేసే ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. విశాఖ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే ఉదయం బాగా ఉంటుంది.

వృశ్చికం

ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాలవల్ల కేవలం తాత్కాలికమైన ప్రయోజనమే కాకుండా ముమ్మందుకూడా తగిన ఉపయోగం ఉంటుంది. ఉద్యోగంలో పాటి వారిలో గౌరవం బాగా ఉంటుంది. స్థిరాస్తి వ్యవహారాల్లోమాత్రం అంత బాగా ఉండవు. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే ఉదయం బాగా ఉంటుంది.

ధనుస్సు

ఈ దినం మీ కార్యక్రమాలకు కొన్ని ఆటంకాలు వచ్చేటట్లు కన్పిస్తాయిగాని, మీరు చాకచక్యంతో వ్యవహరించడంవలన వాటిని అధిగమించడమే కాకుండా వృత్తి వ్యాపారాల్లో తగిన అభివృద్ధిని సాధింపగలరు. ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి. మూలా నక్షత్ర జాతకులు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం

మీరు తాత్కాలిక ఉద్రేకాలకు లొంగిపోవటంవలన వృత్తి వ్యాపారాల్లో చేజిక్కిన అవకాశాలనుకూడా కోల్పోయే ప్రమాదం ఉంది. సంతానానికి అనారోగ్య సూచనలు ఉన్నాయి. ఆడంబరంకోసం వ్యయం జరుగుతుంది. శ్రవణ నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు మరుకుగా సాగడంవలన ఆదాయం బాగా ఉంటుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. శుభకార్యాల విషయంలో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. శతభిషా నక్షత్ర జాతకులుమాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మీనం

వృత్తి వ్యాపారా

శ్రీ మేడా రామకృష్ణయ్య, M.Sc(Tech)

ఆనంతపూరు వాస్తవ్యులైన శ్రీ మేడా రామయ్య శెట్టిగారి కుమారులు. జియాలజీలో ఉన్నత సాంకేతిక విద్యల నభ్యసించుటకై భారత ప్రభుత్వ స్కాలర్‌షిప్ పొంది, 22 సెప్టెంబరున న్యూఢిల్లీ నుండి మస్కో వెళ్లిరి.

అసలైన
కర్పూరము
బిళ్లలు
మరియు గడ్డలుగాను
ఇప్పుడు ధారాళముగా అభించుచున్నవి.
తయారు చేయు వారు :
కేంఫర్ & అలైడ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
బొంబాయి
ఫాక్టరీ: క్లస్టర్ బక్‌గంజి, బరేల్లి (ఉ.ప్ర.)

బహిరంగ ప్రకటన

1965 నకు తెలంగాణా తూర్పు—ఉపాధ్యాయుల నియోజక వర్గమునకు వోటర్ల జాబితా తయారుచేయు విషయమై ఇందు మూలమున ఇవ్వబడు నోటీసు :—

(1) నల్గొండ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ మరియు ఆదిలాబాద్ జిల్లాలతో కూడినఉపాధ్యాయ నియోజకవర్గముకు వోటర్ల జాబితా తయారుచేయ ప్రారంభించబడినది.

(2) దరఖాస్తు ఫారములు వలయువారు ఫారం ఒక్కొంటికి 10 పైసల చొప్పున చెల్లించి, వరంగల్ జిల్లా కలెక్టరువారి కార్యాలయంనుంచి ఆఫీసు పనివేళలలో పొందవచ్చును. (కైప్ చేయబడిన, సైక్లోస్టయిల్ చేయబడిన లేక వ్రాతప్రతులను ఉపయోగించినను అభ్యంతరములేదు.)

(3) 1960 వోటర్ల జాబితాకు అనుబంధమైన జాబితాలో తమ పేర్లు నమోదు చేసికొనుటకు అర్హులైనవారు లేక నమోదు చేయుంచుకొనదలచినవారు వెనుకటి జాబితాలో నమోదు లేకుండా తమ పేర్లు ఉన్నను, లేకున్నను దరఖాస్తులను పారం 19 నందు సంబంధపడు మాకార్యాలయమునకు 7 నవంబరు 1965 తేదీలోగా చేరునట్లు పంపవలయును. లేక అందజేయవలయును.

ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్,
వరంగల్, } తెలంగాణా తూర్పు
11-9-65 } ఉపాధ్యాయుల నియోజకవర్గము.

బహిరంగ ప్రకటన

1965 నకు తెలంగాణా పట్టభద్రుల నియోజకవర్గమునకు వోటర్ల జాబితా తయారుచేయు విషయమై ఇందుమూలమున ఇవ్వబడు నోటీసు :—

(1) మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండజిల్లాలతోకూడిన తెలంగాణా ప్రాంతపు గ్రాడ్యుయేట్ కాంస్టిట్యూయన్సీయొక్క వోటర్ల జాబితా తయారుచేయుటకు ప్రారంభించబడినది.

(2) దరఖాస్తు ఫారములు వలయువారు ఫారము ఒక్కొంటికి 10 పైసల చొప్పున చెల్లించి వరంగల్ జిల్లా కలెక్టరువారి కార్యాలయమునుండి ఆఫీసు పనివేళలలో పొందవచ్చును. (కైప్ చేయబడిన, సైక్లోస్టయిల్ చేయబడిన లేక వ్రాతప్రతులను ఉపయోగించినను అభ్యంతరములేదు.)

(3) 1960 వోటర్ల జాబితాకు అనుబంధమైన జాబితాలో తమ పేర్లు నమోదు చేసికొనుటకు అర్హులైనవారు లేక నమోదు చేయుంచుకొనదలచినవారు వెనుకటి జాబితాలో నిబిడ్రము లేకుండా పేరుతో నమోదు చేయుంచుకొనుటకు ఫారము 18లో పూర్తి చేసి మా కార్యాలయమునకు 7 నవంబరు 1965 తేదీలోగా చేరునట్లు పంపవలె. / అందజేయవలయును.

(4) (ఎ) యూనివర్సిటీపట్టభద్రులు తమ దరఖాస్తులతో పాటు బరిజిస్టర్ డిగ్రీలు లేక డిప్లొమా వగైరాలను లేక అటెస్టెడ్ కాపీలు జతపరచ వలసరములేదు. దరఖాస్తులోని 2వ పేరాగ్రాఫ్‌లోని స్టేట్‌మెంట్‌కుఆధారముగా అర్హులైనవారు లేక నమోదు చేయుంచుకొనదలచినవారు వెనుకటి జాబితాలో నిబిడ్రము లేకుండా పేరుతో నమోదు చేయుంచుకొనుటకు అర్హులైనవారు లేక నమోదు చేయుంచుకొనదలచినవారు వెనుకటిజ

అర్ధరాత్రి హత్య!
అంతులేని సహస్యము!!
హత్యగావింపబడిన వ్యక్తి
ప్రేతమై సంచరించుట!!!
ఈచిత్రం నేడే చూడండి
విజయవాడ-శేష్‌మహల్ లో
ఎన్. బి. ఫిల్మ్స్ వారి : (హాట్లీతో ప్రారంభం)

ఏక్ సాల్ కి సహిలె

సయీదాఖాన్, సుజిత్ కుమార్, కెయిన్ సింగ్, జాగీర్దార్, హెలెన్

సంగీతం : అర్జున్ దర్శకత్వం : ధర్మకుమార్

భీమవరం—స్వామిజీలో క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ఇప్పుడు నడుస్తూంది :



ఇంటర్నేషనల్ రిలీజ్. SUVAI NA

అంతర్జాతీయ ద్రవ్య స్థిరీకరణ నిధి ఏర్పాటు

ప్రపంచబ్యాంకు సదస్సులో భారత్ సూచన: ఆర్థిక వ్యవహారాల్లో వర్తమాన దేశాలకు సముచితప్రాత

వాషింగ్టన్, సెప్టెంబర్ 30

వర్తమాన దేశాల వ్యవహారాలపై ప్రస్తుతి నిర్బంధాలు తొలగే రీతిలో సహేతుకం నిర్నిబంధమైన అంతర్జాతీయ ద్రవ్య చెలామణి ప్రాతిపదికపై విజ్ఞీ చెల్లింపుల సౌకర్యాలని రూపొందించాలని ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి వార్షిక సభలో భారత్ సూచించింది

వర్తమాన దేశాలకు మధ్యంతర కాలపరిమితితో కూడిన ఋణసహాయాలను తీర్చే నిమిత్తం అంతర్జాతీయ స్థిరీకరణనిధి అని మరో సంస్థను ఏర్పాటు చేయాలని కూడా భారత ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. భూతలింగం సూచించారు.

అంతర్జాతీయ చెల్లింపుల సమస్య పరిష్కార కృషిలో సంపన్న, బడుగు దేశాలన్నిటికి సముచితప్రాత్ర వహించే అవకాశం ఉండాలని ఆయన అన్నారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సదస్సులో అధిక సంఖ్యాకుల ఏకీభావం ద్వారా మాత్రమే ఈ సమస్యపరిష్కారం కాగలదని, ఇతరత్రా మరెక్కడో జరిగిన నిర్ణయాలను అంగీకరించడం సాధ్యపడబోదని ఆయన వివరించారు.

శ్రీ భూతలింగం తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు.: బడుగు దేశాలు విస్తృతంగా మారక ద్రవ్య నిల్వలను కలిగివుండజాలవు. వారికి ఉండే కొద్దిపాటి నిల్వలు సైతం ప్రధాన దేశాల కరెన్సీ రూపంలో వుంటాయి. అందుచేత చెలామణికి పాదనాత్మైన కీలక కరెన్సీలు పటిష్ఠంగా వుండాలి.

అంతర్జాతీయ నిల్వలను రూపొందించాలని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము. అలా ఏర్పాటు చేయటం న్యాయమేకాకవిజ్ఞతాయుత మైనది. ప్రధాన దశలో బడుగు దేశాల కొనుగోలు శక్తిని పెంపొందించే రీతిలో ఈ అంతర్జాతీయ నిల్వలను ఏర్పాటు చేయాలి.

అంతర్జాతీయ ద్రవ్య చెలామణి, అభివృద్ధి నిధులు సమకూర్చటం అనేవి ఒక విధంగా చేర్పేరు సమస్యలనే మేము అంగీకరిస్తాము. అయితే అంతర్జాతీయ ద్రవ్య సమస్యలు పరిష్కారానికి మేము యత్నించడానికి అది అవరోధం కారాదు. ఆ సమస్యలు పరిష్కారం కావడమే కాక అభివృద్ధికి నిధులను సమకూర్చుకోడానికి కూడా తత్వరితంగా దోహదం జరుగుతుంది.

వర్తమాన దేశాలకు 15 సంవత్సరాల గడువులో నిర్నిబంధంగా ఉపయోగపడే ఋణ సదుపాయాలను కల్పించే విషయంలో సంతృప్తి కరమైన ఏర్పాట్లు ప్రస్తుతం లేవు. అభివృద్ధి కార్యకలాపాలకు లభిస్తున్న సహాయంలో అధిక భాగం నిర్దిష్టమైన వస్తువుల కొనుగోలుకు ముడిపడి వుంటున్నది. కొద్దిపాటిగా లభిస్తున్న నిర్నిబంధమైన ఆర్థిక సహాయమైనా స్వల్ప వ్యవధిలో తిరిగి చెల్లించ వలసినదిగా ఉంటున్నది.

దారిద్ర్యం, క్షుద్బాధ, జీవితావసరవస్తువుల కొరత అనే జటిల సమస్య లను వర్తమాన దేశాలు సుదూర భవిష్యత్తులో అధిగమించగలవనడంలో ఎట్టి సంశయం లేదు.

అభివృద్ధి కృషి ప్రథమ దశాబ్ద ప్రథమ మార్గంలో కలిగిన అనుభవం అంత ప్రోత్సాహకరంగా లేదు. ఏటా 5శాతం లభివృద్ధి అనే నిశ్చిత లక్ష్యం కూడా వర్తమాన ప్రాంతం మొత్తం మీద సాధ్యపడనే లేదు.

అందుచేత బడుగు దేశాలలో రానున్న సంవత్సరాలలో మరింత త్వరిత గతిని లభివృద్ధి సాధించవలసి వున్నది.

పాకిస్తాన్ హెచ్చరిక

తక్కువ వడ్డీ ఎక్కువ గడువుపై ఋణాలు లభించని పక్షంలో వర్తమాన దేశాలకు సంపన్న దేశాల నుంచి అందే సహాయంలో అధిక భాగం పాతబాకీలు చెల్లింపుకే సరిపోయే స్థితి త్వరలోనే ఏర్పడ గలదని పాకిస్తాన్ ఆర్థిక మంత్రి హెచ్చరిక చేశారు.

వర్తమాన దేశాలు 1964 లో పాతబాకీల చెల్లింపుకే 350 కోట్ల డాలర్లు వినియోగించవలసి వచ్చిందని ఆయన అన్నారు.

సంపన్న దేశాలు వర్తమాన దేశాలకు చేసే సహాయాన్ని ఏటా 900 కోట్ల డాలర్లకు స్థాయిన కొన్నేండ్లపాటు కొనసాగించాలని ఆయన అన్నారు.

సంపన్న దేశాలు తాము దిగుమతి చేసుకొనే వస్తువుల ధరలను తగ్గించి, తమ సుంకాలు ధరలను పెంచాయని, ఫలితంగా బడుగు దేశాలకు కలిగిన నష్టం మేరకైనా అధిక సహాయం లభించ కేదనీ ఆయన అన్నారు.

సంపన్న దేశాల ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు బడుగు దేశాల ప్రజలు తోడ్పడడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ముస్లింల ఆస్తులకు, ప్రాణాలకు పూర్తి భద్రత

హైదరాబాద్ సభలో ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 1 : ఇంటి లగరాలలోను, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోను గల ముస్లింల ఆస్తులను, ప్రాణాలను పూర్తి భద్రతను కల్పించ గలమని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి హామీ ఇచ్చారు.

ప్రస్తుత అల్లర్లకు సంబంధించి మత సామరస్యాన్ని పరిరక్షించటంలో ప్రజలు ఎంతో ఆదర్శప్రాయంగా వ్యవహరించినందుకు ఆయన వారికి తన జోహార్లను అర్పించారు.

నాంపల్లి మార్కెట్ మైదానంలోని మూసీ పరీ పార్కులో జరిగిన సాయంకాలం జరిగిన ఒక సభలో శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రసంగిస్తూ, ప్రస్తుత పరిస్థితిని పాకిస్తాన్ దృష్టించవలదని, ప్రజాస్వామ్య సత్పక్షుల ద్వారా తమ ప్రజల అభిప్రాయాలను తెలుపుకొనలేని పాకిస్తాన్‌కు, కాశ్మీర్‌లో జనాభ్యాసేకరణను కోరే హక్కులేదని చెప్పారు. మతవాద దేశాలను ఆయన నిరసించారు.

ఈ సభలో బొగ్గు గోకు వర్తకుల సంఘం నాయకుడు జాతీయ రక్షణ నిధికి గాను 7000 రూపాయలకు ఒక చెక్కును ముఖ్యమంత్రికి సమర్పించారు. శాసన సభ్యుడు శ్రీ ఎం. ఎం. హాషిమ్ సభకు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షుడు శ్రీ వి. వి. రాజు మాట్లాడుతూ పాకిస్తాన్‌కు ఆయుధ సహాయాన్ని చేయడం అమెరికా కొనసాగించినట్లయితే, పాకిస్తాన్ చిక్కులను చెప్పివెట్టగలదని అన్నారు.

వాంగ్ కైషేక్ ప్రభుత్వానికి అమెరికా సహకారం చేసిన ఆయుధాలు చిట్ట చివరకు కమ్యూనిస్టు చైనాకు ఎలా చేరాయో, పాకిస్తాన్‌కు అందే ఆయుధాల గతి కూడా అంతే కావచ్చునని ఆయన అన్నారు.

నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ ప్రసంగిస్తూ, వర్తకుల ధరలను పెరగకుండా చూడాలని అన్నారు.

డిప్యూటీ మేయర్ శ్రీ సయ్యద్ లతీఫ్ అలీ కూడా ప్రసంగించారు. బొగ్గు వర్తకుల సంఘం కార్యదర్శి శ్రీ పూర్ణ ఏర్ ఎ. బకాబ్ స్వాగతం చెప్పారు. సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. ఎ. షహీద్ వందన సమర్పణ చేశారు.

అంతకు ముందు శాసనసభ ఉపసభాపతి శ్రీ వి. కె. నాయుక్, సంఘం కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

భారత్‌కై నౌకలు నిర్మించటానికి జపాన్ అంగీకారం

న్యూఢిల్లీ, అక్టోబర్ 1 : భారతదేశం కోసం వాణిజ్యనౌకలు నిర్మించటానికి జపాన్ తన సంసిద్ధతను తెలియజేసిందని అభివజ్ఞార్గాలవారు ఇక్కడ చెప్పారు.

జపాన్ అంగీకృతి వివరాలు తెలియరాలేదుగాని, యంత్రపరిజ్ఞాన, సాంకేతిక సహకారం, ఋణ సహాయం, జపాన్ మనకు లభింపజేయవచ్చునని భావిస్తున్నారు.

కొచ్చిన్‌వద్ద ఆధునికమైన రేవును నిర్మించటంలో భారత్‌కు సహకరించటానికి, జపాన్ పథకం వేసుకొంటూ ఉండటం ధృష్ట్యా ఈ క్రొత్త అంగీకారం ఇక్కడ హెచ్చు ఆసక్తిని రేకెత్తించింది.

కొచ్చిన్ రేవు పథకం సాంకేతిక అంశాల నివేదికను ఒక జపాన్ నిపుణుల బృందం సమర్పించింది. రేవు నిర్మాణానికి "ఎన్ను"లో ఋణ సహాయంకోసం సంప్రదింపులు జరుపవలసి ఉన్నది. నాలుగవ ప్రణాళికలో నిర్మింపబడే కొచ్చిన్ రేవుకు, ప్రస్తుత అత్యవసర పరిస్థితి కారణంగా, అత్యధిక ప్రాముఖ్యత ఇవ్వబడే అవకాశాలున్నాయి.

విమానాలలో వెళ్లే గుజరాత్ అధికారులు

భీమాపట్టాలు తీసుకొనటానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

రాజకోట్, అక్టోబర్ 1 : అధికారరీత్యా, విమానాలలో ప్రయాణంచేసే గుజరాత్ ప్రభుత్వ మంత్రులు, ప్రభుత్వోద్యోగులు రాష్ట్రప్రభుత్వ ఖర్చుపై భీమా చేయించుకొనవచ్చును.

మంత్రులు, ప్రభుత్వోద్యోగుల పేర్ల మీద భీమా పట్టాలు తీసుకొనాలని, గుజరాత్ ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది. శ్రీ బల్వంతరాయ్ మెహతా, ఇతరులు విమానంలో ప్రయాణిస్తూ ప్రాణాలు కోల్పోవటం వలన ఈ నిర్ణయం వైపుకొనబడింది.

గుజరాత్ ప్రభుత్వం నిర్ణయించిన ఈ పథకంక్రింద తీసుకొనబడే భీమాపట్టాలు ఈ క్రింది విధంగా ఉంటాయి. రు. 100 తెచ్చుకునే ఉద్యోగులు : 10,000; రు. 101 పైన 300 వరకు : 20,000, 301 పైన 1,000 వరకు : 20,000 1,000 నుంచి 2,000 వరకు : 60,000 2,000 పైన : 1,00,000.

భారత్ పట్ల బ్రిటన్ వ్యతిరేక వైఖరి

జాన్ ఫ్రీమన్‌తో సి. స్. ఝా చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 1 :

పాకిస్తాన్ దురాక్రమణ ఫలితంగా ఇటీవల జరిగిన సంఘటనల దృష్ట్యా భారత్, బ్రిటిష్ దేశాల సంబంధాలలో సంభవించిన ఎరిణామాలను గురించి భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ సి ఎస్ ఝా, ఢిల్లీలోని బ్రిటిష్ హైకమిషనర్ శ్రీ జాన్ ఫ్రీమన్‌లు నిన్న చర్చించినట్లు తెలియవచ్చింది.

విదేశాంగశాఖ కార్యదర్శి అభ్యర్థనపై ఈ చర్చలు జరిగాయి.

బ్రిటన్ పాకిస్తాన్‌పట్ల అవలంబిస్తున్న పక్షపాత వైఖరి విషయమై, దేశంలోని ప్రజలు, ప్రభుత్వం వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలను శ్రీ ఝా, శ్రీ ఫ్రీమన్‌కు నివేదించినట్లు తెలుస్తున్నది.

శ్రీమతి ఇందిరాగాంధి నిశిత విమర్శ

రేడియో, సమాచారశాఖామంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న కామన్వెల్త్ విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ భారత్, పాకిస్తాన్ పోరాటం సందర్భంగా బ్రిటిష్ ప్రభుత్వం, బ్రిటిష్ పత్రికలు అనుసరించిన భారత వ్యతిరేక వైఖరి భారత ప్రజలకు ఎంతో బాధను కల్గించినదని అన్నారు.

బ్రిటన్‌నుంచి తాము ఏ విధమైన అభిమానాన్ని కోరడంలేదని, కాగా, న్యాయబుద్ధితో వ్యవహరించాలని మాత్రమే తాము వాంఛిస్తున్నామని, ఈ పద్ధతిని నిరాకరించి, బ్రిటన్ బాహాటంగా భారత వ్యతిరేక వైఖరిని అవలంబించినదని ఆమె చెప్పారు.

తమ స్వాతంత్ర్యాన్ని ఎలా పరిరక్షించుకోవాలో భారత ప్రజానీకానికి బాగా తెలుసునని పాకిస్తాన్ మాదిరిగా, భారతదేశం బ్రిటిష్ ప్రభుత్వంచేత కృత్రిమంగా రూపొందించబడినదికాదని ఆమె తెలిపారు.

కామన్వెల్త్ విద్యార్థుల బృందం నాయకుడు కర్నల్ గ్రిగరీ మాట్లాడుతూ భారత్, బ్రిటన్‌ల మధ్య గల కామన్వెల్త్ సంబంధాలను పరిరక్షించడానికి ప్రతి వ్యక్తి కృషి చేయాలని విజ్ఞప్తిచేశారు.

ఢిల్లీ విద్యార్థుల నిరసన ప్రదర్శన

భారత్—పాకిస్తాన్ పోరాటాన్ని గురించి వాస్తవానికి విరుద్ధంగా, భారత్‌కు వ్యతిరేకంగా ఉన్న వార్తలను ప్రచురించిన న్యూస్‌వీక్, లైఫ్ అనే అమెరికన్ పత్రికల ప్రతులను ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థులు నిన్న విశ్వవిద్యాలయ ఆవరణలో తగులబెట్టారు.

ఆ తర్వాత వారు ఆ రెండు పత్రికల స్థానిక కార్యాలయాల వద్దకు, బి.బి.సి. కార్యాలయం వద్దకు వెళ్లి ప్రదర్శనలు జరిపారు.

'భారత వ్యతిరేకులయిన విదేశ విలేఖరులను భారత్‌నుంచి పంపివేయండి' అనే నినాదంగల అట్టలను వారు ప్రదర్శించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50: సా॥ 7. ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30 సా॥ 6: రా॥ 9.]

ఆదివారం: అక్టోబరు 3

హైదరాబాద్-ఎ

405.4 మీ

ఉ : 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 లలిత సంగీతం 7.30 అమరవాణి 7.45 స్వరమండల్ 8.15 సంకీర్తనం 9.00 బచ్చోంకేలయే 10.00 సర్గం

మ : 12.30 చిత్రజగత్ 1.00 రంగవల్లి 2.00 ప్రాదేశిక సంగీత్ 2.20 బాల వినోదం 3.00 'చిత్రవారాయణ'

సా : 5.30 స్థానిక ప్రకటనలు 5.35 హరికథా సప్తాహం 6.15 ప్రాంతీయవార్తలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 నిరీక్షణ 7.30 సమస్యాపూరణం 7.45 లలిత 8.15 అమాయకపు పాట 8.20 గానవాణి 9.45 నాటిక 10.15 [illegible] 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

[illegible] : 265.5 మీ

విశాఖపట్నం : 322.6 మీ

సా : 5.30 సుందర రా : 9.30 సరిగమ

89.42 మీ

ఉ : 6.30 ఎ వరె 8.00 ఎ వరె 8.30 మీరు.

మ : 12.30 ఎ వరె 2.10 గానమధుర 2.20 ఎ వరె

సా : 5.30 ఎ వరె 7.15 ఎ వరె 8.30 చిత్రమ 8.45 ఎ వరె 9.40 ఎమ్. ఎస్. సుబ్బలక్ష్మి 10.35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ

ఉ : 6.30 శుభోదయం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 అమరవాణి 7.45 సుబద్ధ సంగీత్ 8.30 బొమ్మరిల్లు.

మ : 12.30 వయొలిన్ 1.00 రంగవల్లి 3.00 చిత్రనారాయణ.

సా : 5.30 స్థానిక ప్రకటనలు 5.35 హరికథా సప్తాహం 6.25 ప్రస్తుతాంశం 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 విశేషాలు 7.30 సరసవినోదిని 7.45 ఫిల్మ్ సంగీతం 8.00 వాద్యబృందం 9.45 లలిత సంగీతం : పి. సరస్వతి 10.00 వయొలిన్ 10.35 జనగణమన.

మద్రాస్-ఎ

ఉ : 6.00 మంగళగానం 6.05 సకల కళావల్లి 6.40 ఆంగ్లంలో వార్తలు 6.55 లలిత్‌వాక్కు 7.00 సంగీతమంజరి 7.15 త.వా 7.30 చిత్రగానం 8.15 రుక్మిణి రాజగోపాల్ 9.15 రూపకం 9.30 ఇలక్కియ ఏడు 10.15 వాద్య సంగీతం 10.30 వివిధభారతి రిలే 11.55 ప్రాంతీయ సెయిదిగల్.

మ : 12.00 వాద్యగోష్ఠి 12.30 సూర్యకాంతి 1.00 ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ 1.40 చిత్రగానం 1.50 గీతమంజరి 2.00 త.వా 2.10 పాపులర్ 3.00 చిత్రగానం 3.35 'కరుణామూర్తి' 4.35 మరుత్వకుడి రాజగోపాల అయ్యర్.

సా : 5.35 ఎమ్. మాలతి 6.00 ఎ వరె 6.05 ప్రాంతీయ సెయిదిగల్ 6.20 మధురగీతం 6.45 ఉర్దూక్కాల్ 7.00 చిత్రగానం 7.15 త.వా 7.30 వ్యవసాయదారులకు 8.15 శాస్త్రీయ సంగీతం 8.45 వీణ 9.15 సెయిది అరంగం 9.30 బి వరె 10.35 మధురమణి 11.00 హిందూస్థానీ సంగీతం [illegible]

మద్రాస్-బి

211.3 మీ

ఉ : 6.35 ఎ వరె 7.15 మెల్లిసై కె. వీరమణి 7.30 ఎ వరె 8.15 హిందూస్థానీ సంగీతం 8.45 ఆటవిడుపు 10.30 ప్రసారసమాప్తి.

మ : 12.30 కీర్తనమాల 1.30 ఎ వరె 2.00 బొట్టిలి.

సా : 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరె 6.20 స్థానిక ప్రకటనలు 6.35 వీణ 7.15 వాద్య సంగీతం 7.30 గీతమాలిక 8.15 సంగీతమంజరి 9.30 పాశ్చాత్య సంగీతం 10.35 జనగణమన.

Printed and Published for Nageswara Rao Estates Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar Vijayawada-3 Editor S Sambhu Prasad Phone: Vijayawada 2667, 2660

ఉద్యోగులు కావలెను

రాయలసీమ, నెల్లూ, కర్నూ ఆంధ్రలో ఏజంటు పనికి అనుభవులు తెప్పించుకున్నవారు పూర్తి వేళ "వాణిజ్యసభ" గుంటూరు—1 15-10-65 లోగాను త్వరలో సంప్రదించగలరు.

కావలెను

మాస్టర్లు, శిక్షకులు, నెయ్యిలు, ఉన్నిపస్త్రాలు మన్ప్రాంతంలో ప్రమేయమున్నవారికి. 225, ఉచితంగా సైకిల్. ప్రాపర్టీలు ఇండస్ట్రియల్ Lion fabrics mills Ludhiana.

కేరళ వాషెల్ సోప్ వాడండి
మీ బాధలనుంచి విముక్తి పొందండి
WASHELL SOAP
ఎప్పుడూ వంటింట్లోనే ఉంగిసలాడకండి
దీప మార్కు సబ్బు
పాత్రలను శుభ్రపరచడానికి వాడండి
కేరళ సోప్స్ & ఆయిల్స్ లిమిటెడ్
పోస్ట్ బాక్స్ నెం. 1, కాలికట్-11
(కేరళ ప్రభుత్వ సంస్థ)

పేరుశంకరం గారా? అది జటాజూటం-మరి నెత్తిమీద గంగ లేదేమండీ?
మా వూరు చెరువులో ఉందండీ!
గోకుల్ ఆర్ట్ థియేటర్స్ వారి
విశాలహృదయాలు
అందరూ చూడవలసిన వినోదభరిత చిత్రం
REVATHI శ్రీకృష్ణాసినీ కళాకళాశాల

శ్రీనివాస్ మూవీస్
సంక్రమణ పర్వంతో సాగుతున్న తాజా తెలుగు అపజయాల పరంపరలో చిత్రం
సింగపూర్ సినిమా
4వ వారం

భంగ పరుచుకోవడం కంటే
బలంచూపి గౌరవం
కాపాడు కోవటం మేలు

ప్రజాతంత్రం మనగమ్యం
మత రహిత వ్యవస్థ
మన ధ్యేయం

నవయుగ ఫిల్మ్స్
విజయవాడ సికింద్రాబాద్ గుంటూరు

3వ వారం
రవిశ్రీ ఫిలింస్
ఉక్కుమనిషి
(ఈస్ట్‌మన్ కలర్)
పాటలు-మాటలు-సంగీతం అనిశెట్టి పామర్తి. బి.గోపాలరావు. ఎడిటింగ్ శ్రీరాం దర్శకత్వం వాణీ రిలీజ్



త్వరలో
ఉత్తరహిందూదేశమంతటా విజయయాత్ర సాగిస్తున్న ఈ సంవత్సరపు ఉత్తమ చిత్రం
A.R. ప్రొడక్షన్స్
సదాశివ్
సంగీతం రోషన్ దర్శకుడు R.భట్టాచార్య
నందా..మనోజ్‌కుమార్ మెహమూద్..సుబ్బాఖోటే శశికళ..లలితాపవార్
శ్రీవెంకటరమణ పిక్చర్స్